క్లుప్తంగా

దుండగుల దుశ్చర్య


వైఎస్సార్ విగ్రహానికి వేసిన పూలహారాలను తెంపేసిన దృశ్యం

చిలమత్తూరు: వైఎస్సార్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పూల హారాలు వేశారు. దీన్ని జీర్ణించుకోలేని గుర్తుతెలియని దుండగులు పూలహారాలను తొలగించారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి ముప్పని వైఎస్సార్‌సీపీ నాయకులు ఖండించారు.

సావనీర్ ఆవిష్కరణ

హిందూపురం టౌన్: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో పట్టణానికి చెందిన దివంగత రిటైర్డ్ ఎస్పీ, మాజీ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఇలియాజ్ సేట్ పుస్తక సావనీర్‌ను ఆవిష్కరించారు. నింకంపల్లి జామియా మసీదు ముతవల్లీ అంజాద్, టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్‌ఫారూక్, హుదా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మునీర్ అహ్మద్, సేట్ మసీదు ముతవల్లీ అబూబకర్ సిద్దిక్ సేట్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని డ్రైవర్ల ధర్నా

మడకశిర: మడకశిర తహసీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ వాహనాల డ్రైవర్లు సోమవారం ధర్నా చేశారు. తమ అద్దె బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వాహనాల అద్దెను పూర్తిస్థాయిలో చెల్లించకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బిల్లులు మంజూరు కాగానే వాహనాల అద్దె బకాయిలను చెల్లిస్తామని తహసీల్దార్ వెంకటేష్ వారికి హామీ ఇచ్చారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


పారిశుధ్య నిర్వహణ పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్

చిలమత్తూరు: పారిద్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఆయన మండలంలోని టేకులోడు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగాగా రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

అగళి: మండల పరిధిలోని ఇరిగేపల్లిలో అదే గ్రామానికి చెందిన రవి అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా సోమవారం ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ వీరేష్ తెలిపారు.

అప్రమత్తతతోనే ప్రమాదాలకు చెక్


మాట్లాడుతున్న అదనపు జిల్లా న్యాయమూర్తి శైలజ

హిందూపురం అర్బన్ : అప్రమత్తతతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ తెలిపారు. సోమవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మీలతో కలిసి న్యాయవిజ్ఞాన సదస్సుకు హజరయ్యారు. రోడ్డు నిబంధనలు ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

రొళ్ల: మండలంలోని శివబాలయోగినగరంలో నివాసం ఉంటున్న తిమ్మస్వామి పని నిమిత్తం మడకశిర వైపు వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తున్నాడు. అయితే రొళ్లకొండ గ్రామం జాతీయరహదారిపై కుక్కలు అడ్డురావడంతో వాహనం అదుపుతప్పింది. తీవ్రంగా గాయపడిన తిమ్మస్వామిని హిందూపురం ఆస్పత్రికి తరలించారు.

వర్షం కోసం కుంభాభిషేకం


హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

మడకశిర: వర్షం కోసం పట్టణంలోని చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సహస్ర కుంభాభిషేకం నిర్వహించారు. 1,101 కుండల పవిత్ర జలంతో స్వామికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరణం లేని మహానేత వైఎస్సార్



- అన్ని ప్రాంతాల్లో ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి
- జోరుగా వైఎస్సార్‌సీపీ శ్రేణుల సేవా కార్యక్రమాలు
- వైఎస్సార్ సేవలను గుర్తుచేసుకున్న నాయకులు

మరణం లేని మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు కొనియాడారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని నాయకులు తెలిపారు.

కొండంత అభిమానం


వైఎస్సార్ విగ్రహానికి రంగులు వేస్తున్న తాపీమేస్త్రీ ప్రసాద్

రొద్దం: మండల కేంద్రంలోని పావగడ–పెనుకొండ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఇటీవలే టీడీపీ మూకలు ధ్వంసం చేశాయి. వైఎస్సార్ విగ్రహానికి ఉన్న చేయి విరిగిపోయింది. స్పందించిన తాపీమేస్త్రీ ప్రసాద్ తన స్వంత ఖర్చుతో చేయి రిపేరీ చేసి విగ్రహానికి కొత్తగా రంగులు వేయించి అభిమానం చాటుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన్ను అభినందించారు.

పెనుకొండ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, కౌన్సిలర్లు మడకశిర రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు బోయ నరసింహా, నాగలూరుబాబు, ఎంపీపీ గీత, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, భాస్కర్‌నాయక్, శేషాద్రి, రామాంజినేయులు, నాయకులు శంకరరెడ్డి, ఫరీద్, బోయబాబు, శ్రీరాములు, రాంపురం ఈశ్వర్, మారుతి, చందానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని వేడుకగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ రూప, నాయకులు బి.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, మారుతీరెడ్డి, కోఆప్షన్ షఫీవుల్లా, లక్ష్మీనారాయణరెడ్డి, కలిపి శ్రీనివాసులు, సి.నారాయణరెడ్డి, ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, అక్కులప్ప, రాజారెడ్డి, నరసింహులు, న్యాయవాది అశ్వర్థనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు , జేసీఎస్ మండల కన్వీనర్ శివకుమార్, సర్పంచులు జగదాంబక్రిష్టప్ప, హనుమంతరాయప్ప, ఎంపీటీసీలు పాతలింగప్ప, సుశీలనాగేష్, సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

లేపాక్షి: మండల కేంద్రంలోని బస్టాండు సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వత్తనారాయణ, మంజునాథ్, కోఆప్షన్ సభ్యులు బషీర్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, మద్దిపి లక్ష్మీనారాయణ, రంగారెడ్డి, ఎంపీటీసీలు రాఘవేంద్రరెడ్డి, ఆదినారాయణ, మంజునాథ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూల మాలలతో నివాళులర్పించారు. మండల కన్వీనర్ నరసింహమూర్తి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, సర్పంచులు లక్ష్మీదేవి, బాలకృష్ణ, ఎంపీటీసీలు లక్ష్మీ, లింగమ్మ, కోఆప్షన్ సభ్యుడు సలీం, ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, మాజీ కన్వీనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రొళ్ల పట్టణంతో పాటు పిల్లిగుండ్ల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహారెడ్డి, తాలూకా జేసీఎస్ బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, సర్పంచులు సదాశివప్ప, నరసింహప్ప, కరియమ్మ, ఎంపీటీసీలు జగదీష్‌బాబు, లింగరాజు, శివన్న తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. వైబీ హళ్లిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప, కదిరేపల్లిలో జిల్లా ఏడీసీసీ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి పార్టీ శ్రేణులతో కలసి వేడుకల్లో పాల్గొన్నారు.

అగళి: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుక, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మహేంద్రప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు రమాకాంత్‌రెడ్డి, కంబాలప్ప, లక్ష్మీనరసప్ప, నరసింహమూర్తి, సర్పంచులు అంజినాయక్, జిలాన్‌ఖాన్, పరంధామ, ఎంపీటీసీ సభ్యులు నాగప్ప, ఈశ్వరయ్య, కో ఆప్షన్ సభ్యుడు రఫీక్, రైతు విభాగం పార్లమెంట్ కార్యదర్శి జగదీష్, సేవాదళ్ చైర్మన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని గోరంట్లలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి పేదల అభ్యున్నతి కోసం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాం నాయక్, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, ముఖ్యనాయకులు గంపల వెంకటరమణారెడ్డి, బూదిలి శ్రీనివాసరెడ్డి, గోరంట్ల ఉప సర్పంచ్ రాజారెడ్డి, రఘురామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, నాగభూషణరెడ్డి, వీరనారాయణరెడ్డి, సహకార బ్యాంక్ అధ్యక్షుడు శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: మహానేత వైఎస్సార్ జయంతిని మండలంలోని చంద్రగిరి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పొగాకు రామచంద్ర , మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాసులు, మండల కన్వీనర్ బాబు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కర్రా సంజీవరెడ్డి, చిట్రా మల్లికార్జున, రాము, ఆదినారాయణ, చంద్రారెడ్డి, పురుషోత్తంరెడ్డి, దుర్గప్ప, మల్లిరెడ్డి, నారాయణస్వామి, పిట్టాబాబు, చంద్రానాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఇడుపులపాయలో మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

వైఎస్సార్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి

పెనుకొండ: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం ఆమె మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసి ఆప్యాయంగా పలకరించారు.

వైఎస్సార్ అడుగుజాడల్లో నడుద్దాం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులందరూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అడుగుజాడల్లో నడుద్దామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్ మాట్లాడుతూ వైఎస్సార్ మన మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. వైఎస్సార్ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వైఎస్సార్ తనయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తూ పేద ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, ఏడీసీసీ బ్యాంక్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ నరసింహమూర్తి, కౌన్సిలర్లు విక్రమ్, నాగేంద్ర, అన్వర్, అంజి, సిద్ధప్ప, మండల కన్వీనర్ రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫకృద్దీన్, జిల్లా కార్యదర్శులు శ్రీరాములు, రాజేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు


మడకశిర: వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఈరలక్కప్ప, నాయకులు


గుడిబండ: కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ రాధమ్మ, మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు


లేపాక్షి: వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


పెనుకొండ: వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


రొద్దం: కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు


అమరాపురం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


చిలమత్తూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


పరిగి: వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

'పురం'లో వైఎస్సార్‌కు ఘన నివాళి


హిందూపురం: మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక, పార్టీ శ్రేణులు


బసవనపల్లిలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకురాలు మధుమతిరెడ్డి

హిందూపురం: దశాబ్దాలు మారినా మరపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని పరిగి బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీపిక మాట్లాడుతూ... వైఎస్సార్ సుగుణాలను పునికి పుచ్చుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి ఆశయాలే వారసత్వంగా ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమమే పరామవధిగా పాలన చేశారన్నారు. అనంతరం పరిగి బస్టాండ్‌లో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, కన్వీనర్లు మన్సూర్, రాము, వైస్‌చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, ముస్తాక్, నాగేంద్రబాబు, ఆయుబ్, రోషన్, రామచంద్ర, నాయకులు శ్రీరాంరెడ్డి, మహేష్, దాదాపీర్, వెంకటేష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు ఫారూఖ్, చాంద్ బాషా, లక్ష్మీనారాయణ, నాగమణి, శివ శంకర్ రెడ్డి, నౌషాద్, గిరి, ఆర్కే ఖలీల్, అయూబ్ బేగ్, షాజహాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మిట్ట మీదపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, ఎంపీటీసీ కృష్ణవేణి, సర్పంచులు నంజప్ప, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు. చలివేందల గ్రామ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనూ వేడుకలు జరిగాయి.

టీచర్స్‌కాలనీలో...

హిందూపురం టీచర్స్‌కాలనీలోని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ నాయకత్వంలో పార్టీ నాయకులు వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆఫీసు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, చంటి, ఎంపీటీసీ షామింతాజ్, వరుణ్‌రెడ్డి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.


రొళ్ల : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మడకశిర: మండలం కదిరేపల్లి క్రాస్‌లో ...


అగళి: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సోమందేపల్లి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


పెనుకొండ: మండలం చంద్రగిరిలో...

నిందితులను అరెస్టు చేయాలి

హిందూపురం: ఎస్‌ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి రాజ్‌సంపత్ హత్య కేసులో ప్రధాన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాజీ ఎంపీ హర్షకుమార్ డిమాండ్ చేశారు. రాజ్‌సంపత్ 40 రోజుల దిన కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రాజ్ సంపత్ తండ్రితో కలసి మాట్లాడారు. ప్రధాన నిందితులు కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు, హోం మినిస్టర్ అనితలు జోక్యం చేసుకొని ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి దళిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

నదిలోకి దూకి మడకశిరవాసి ఆత్మహత్యాయత్నం

యశవంతపుర: కర్ణాటకలో దక్షిణ కన్నడ జిల్లా కుమారధార నదిలోకి దూకి ఆత్మహత్యకు యతి్నంచాడో వ్యక్తి. ఈ ఘటన కోడింబాళ గ్రామం పులిక్కుక్కులో జరిగింది. ఏపీలోని పుట్టపర్తి జిల్లా మడకశిరకు చెందిన రవికుమార్ (40) బెంగళూరు మారతహళ్లిలో నివాసం ఉండేవాడు. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయాడు. రూ. 2 లక్షల వరకూ అప్పులు అయ్యాయి. ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. బెంగళూరు నుంచి కుక్కే సుబ్రహ్మణ్యస్వామి గుడికి వెళ్లి స్వామిని దర్శించుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున తన బ్యాగును కడబ బస్టాండ్‌లో వదిలేసి నది వద్దకు వచ్చాడు. చేతిని కత్తితో కోసుకొని ఆపై నదిలోకి దూకాడు. అయితే మధ్యలో పొదల్లో చిక్కుకుని ఆర్తనాదాలు చేశాడు. స్థానికులు, పోలీసులు అతన్ని రక్షించి పుత్తూరు ఆస్పత్రిలో చేర్పించారు.


రవికుమార్‌ను రక్షించి తెస్తున్న పోలీసులు

యువతి అదృశ్యం


కీర్తన (ఫైల్)

పెనుకొండ రూరల్: రామగిరి మండల కేంద్రానికి చెందిన బోయ కీర్తన, పెనుకొండ మండలంలోని దుద్దేబండలోని తన అన్న నాగరాజు దగ్గర నివసిస్తోంది. అయితే నాలుగు రోజుల క్రితం కీర్తన అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు గాలించినా ఉపయోగం లేకుండా పోయింది. నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రంగడు తెలిపారు.